క్రైస్ కథోత్సవం - 2005
కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# పిచ్చి తుగ్లక్




యన్. రత్నకుమారి (క్రాంతి).

తెలుగు మాస్టారు అప్పుడే క్లాసులో అడుగుపెట్టారు. మాస్టార్ని చూడగానే విద్యార్థులంతా లేచి గుడ్‌మార్నింగ్ సార్! అన్నారు. ఆఁ! సిడౌన్, సిడౌన్ అన్నారు మాస్టారు. పిల్లలంతా కూర్చున్నారు. ఒక విద్యార్థి లేచి, చారుమాతారూ, చారుమాతారూ, కిశోరు నన్ను కొత్తారు అన్నాడు. కూర్చోరా వెధవ, క్లాసులో అడుగు పెట్టానో లేదో! అప్పుడే చాడీలు మొదలు! అంటూ వెనుకవున్న ప్యాంటు ప్రక్కకు లాక్కుంటూ వచ్చి కుర్చీలో కూర్చున్నారు మాస్టారు. బఱ్రెగొంతు బాలు లేచి, ఏంటి మాస్టారు ప్యాంటు లాక్కుంటున్నారు! జారిపోతుందా? నా నిక్కరు కూడా అట్టాగే జారిపోద్ది, అన్నాడు. జారిపోవటం ఏవిటిరా బడ్డు కూర్చో అని, అస్సలు క్రమశిక్షణలేని వెధవులు అన్నారు మాస్టారు. క్లాసంతా నిశ్శబ్దంగా కూర్చున్నారు. మాస్టారు పుస్తకం తెరిచి పాఠం మొదలుపెట్టబోతున్నారు. అంతలో! చారుమాతారూ, చారుమాతారూ అంటూ ఆ

# మేధా దౌష్ట్యం

మేధా దౌష్ట్యం ప్రగతి సూత్రమని
దురాక్రమణలే విజయ గాథలని
అనర్గళంగా సిద్ధాంతించిన వెల్లోళ్ళ వక్రం
వెయ్యేళ్ళ చక్రం
అమానుషంగా పరిభ్రమిస్తే
వాటం గ్రాసం కృశించిపోయి
ఆశల వలయుపు పీట ముడులలో
చిక్కి లయించే బహుజన జాతుల
ఊరూ వాడల చేద బావిలో నీరు నిషిద్ధం
ఎప్పుడూ ఎండని వనాల చెట్లు అదృశ్యం
మాగిలి భూములు బీడు దేలినా
కడ దేరని మా బతుకున ఆశలు
అంగడి సరుకుగ మారిపోయినా
విషాద జీవన విషణ్ణ హృదయం
వందల ఏళ్ళుగ భ్రమిస్తు ఉన్నా
ముందైనా ఓ మంచి జరుగునని
ఆశల పల్లకి మోస్తున్నాం.

(జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా)

- డా॥విద్యాసాగర్ అంగళకుర్తి

విద్యార్థి మళ్ళీ ఏదో చెప్పబోయాడు. చారు మాతారు, ఏవిటిరా అన్నారు మాస్టారు, మరొక స్టూడెంటు లేచి మరండి మీకంటే ముందున్న మాస్టారేమో "సార్" అనమన్నారండి, మీరేమో "మాస్టారు" అనమన్నారండి, అందుకని వీడేమో "సారు, మాస్టారూ" అంటున్నాడండి! అన్నాడు. నీ తెలివి తగలడినట్టే వుంది. ముందు "మాస్టారూ" కాదు కాని "సార్" అనడం నేర్చుకో నాయనా, అంటూ ఆ విద్యార్థి దగ్గరకు వెళ్ళి "సార్" అను అన్నారు. ఆ విద్యార్థి "చార్" అన్నాడు, మాస్టారు నాలుగైదు సార్లు చెప్పించినా కూడా ఆ విద్యార్థి "చారూ" అనడంతో మాస్టారు విసిగిపోయి, నీ నత్తి పోగొట్టటం నా వల్ల కాదుకాని కూర్చోరా, కూర్చో! అంటూ బెత్తంతో ఒకటి తగిలించారు.

మరొక విద్యార్థి లేచి, మరే! మాస్టారు! అంటుండగానే ఏరా! మీ చాడీలేనా నా పాఠం వినేదేమైనా వుందా! అన్నారు మాస్టారు. ఈ ఒక్క మాటే మాస్టారు అన టంతో ఆ౦ తొంద రగా చెప్పు అన్నారు. మరండీ! బాలు, వాళ్ళ నాన్నని తీసుకువస్తా డంట అన్నాడు ఆ విద్యార్థి. ఎందుకురా! పెద్ద వాళ్ళకు ఈ స్కూల్లో చదువుచెప్పరు. రాత్రిపూట వయోజన విద్య అనే స్కూల్లో పెద్దలకు చదువు చెపుతారు. అక్కడకు వెళ్ళమను, అన్నారు మాస్టారు. కాదండీ! వాళ్ళ నాన్నను తీసుకు వచ్చి మిమ్మల్ని తిట్టిస్తా డంట అన్నాడు ఆ విద్యార్థి. అలాగా! అని బాలునిచూసి, పిలవరా పిలువు, మీ నాన్నకు నేనే కబురు పెడదా మనుకుంటున్నాను. నీ వ్యవహారం ఏవిటో ఆయన ముందే తేల్చి వేస్తాను. ఏమనుకుంటున్నావో! పెద్దంతరం, చిన్నంతరం లేదు. నేను బస్తీ నుండి ఇక్కడికి ఎందుకు వచ్చాననుకుంటున్నారు? మీకు పట్టిన బూజు దులపటానికే అన్నారు, మాస్టారు. సార్! మా ఇంటిలో బూజు కర్ర వుంది తీసుకురానా అన్నాడు పెద్దిరెడ్డి కొడుకు. బూజుకర్ర దేనికిరా అన్నారు మాస్టారు. మరి మీరు బూజు దులుపుతారన్నారుగా! అన్నాడు పెద్దిరెడ్డికొడుకు. నోరుమూసుకుని పాఠం వినండి అంటుండగానే బెల్ కొట్టడంతో పాఠం చెప్పడానికి వీలుపడనందుకు మాస్టారు విసుక్కుంటూ వెళ్ళి పోయారు.

మాస్టారు బస్తీ నుండి ఈ ఊరుకు వచ్చి వారం రోజులైంది, ఆ ఊరి పద్ధతి ఏమిటో ఆయనకు ఇంకా తెలియదు. ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్నందుకు తన శక్తికొద్దీ కష్టపడి విద్యార్థులను దండించి యైనా సరే విద్యాబోధన చేయడం, "విద్య" అనే బోధివృక్షాన్ని విద్యార్థుల మనసులలో నాటి విస్తరింపచేయటం, తన విధిగా భావిస్తారు. కాని, బస్తీలో కంటే గ్రామాలలోనే పలుకుబడి గల పెద్దల చలాయింపులు ఎక్కువని ఆయనకు తెలియదు. మరునాడు ఉదయం మాస్టారు క్లాసులో పాఠాలు చెపుతున్నారు. బయట ఎవరో అరుస్తున్నారు. ఎవరా! అని చూసేలోపే ఆ అరుపులు తిన్నగా మాస్టారి క్లాసులోకి వచ్చాయి. ఏందివయ్యా పంతులూ? మా పిల్ల గాన్ని ఏదో అన్నా వంట? ఈ పాపయ్య గారంటే ఏందో నీ కింకా తెలవదు లాగుంది! రేపో, మాపో అదేంది! అని కొంచెం ఆలోచించి గుర్తురాక, ఏందో సెప్పరా అని, పక్కనున్న బాలు నెత్తిమీద కొట్టాడు. బాలు వెంటనే "గిన్నేసు బొక్కు" అన్నాడు. బాలుని చూశాక గాని మాస్టారుకి అర్థం కాలేదు ఆ వచ్చిన శాల్తీ బాలు తండ్రి అని. పాపయ్య అరుపు లకు హెడ్ మాస్టారు పరిగెత్తుకు వచ్చారు. హెడ్‌మాస్టార్ని చూడ గానే పాపయ్య మరింతరెచ్చిపోయాడు. ఏంది వయ్యా ఎడ్డు మాటరూ! ఈ పంతులు నా పిలగాన్ని నానా మాటలు అంటా వుంటే! నువ్వేం చేత్తావుండావూ ఆంట అన్నాడు. హెడ్మాస్టారు కంగారుపడిపోయి, ఏంటండి ఏంజరిగింది? అన్నారు. అడగరాదు! ఆ పంతుల్నే అడుగు! అన్నాడు పాపయ్య. ఏంటండీ! పాపయ్యగారి అబ్బాయిని ఏమ న్నారు అన్నాడు హెడ్మాస్టరు, మాస్టారిని కొరకొరా చూస్తూ! నేనేం అన్నాను? నేనేమి అనలేదండీ! అన్నారు తెలుగు మాస్టారు. ఏంది? నువ్వు ఏవీ అనకుండా! నాకేం పిచ్చి కుక్క కరిసెనా? నీ మీదికి వురికెత్తి రాటానికి! ఏవన్నాడో సెప్పరా అన్నాడు పాపయ్య, కొడుకుని చూస్తూ. "పద్ద" (గేదె) అన్నాడు బాలు మాస్టారిని బిక్కుబిక్కుమంటు చూస్తూ అన్నాడు. "పద్ద" ఏవిటీ అలాంటి మాటలు నేనెందుకు అంటానండీ! అన్నారు తెలుగు మాస్టారు, ఆశ్చర్యంగా. మీరనకుండా బాలు ఎందుకు చెపుతాడండి! అన్నారు హెడ్‌మాస్టారు. నిజం సార్ నేనామాట అనలేదు, అన్నారు తెలుగు మాస్టారు. మళ్ళీ అలాగే అంటారేమిటి అని,

అసలు ఎందుకన్నారో నువ్వు చెప్పుబాలు అన్నారు హెడ్‌మాస్టారు బుజ్జగింపుగా. మరండీ! మరండీ! మాస్టారండీ! ప్యాంట్ లాక్కుంటుంటే నండీ ఏంది మాస్టారు ప్యాంటు జారిపోతుందా? అన్నానండి. అప్పుడేమోనండి! మాస్టారండి ప్యాంటు జారడం ఏంటిరా "పడ్డ" అన్నారండి. బాలు మూతిసాగబెట్టి గారాలు పోతూ చెప్పాడు. ఏవండీ! పాపయ్యగారంతటి అబ్బాయిని పట్టుకుని "పడ్డ" అంటారా? అన్నారు హెడ్ మాస్టారు. తెలుగు మాస్టారిని మింగేసేలా చూస్తూ. అటువంటి మాట నేనెందుకు అంటానండి. నిన్నా! అని కొంచెం సేపు గుర్తుకు తెచ్చు కుని, ఆఁ గుర్తుకు వచ్చింది. నిన్న నేను ప్యాంటు సరిచేసుకుంటుంటే,వీడా! మాస్టారు అనే లోపలే పాపయ్య అందుకుని ఏంది వయ్యా నా పిల్లగాడు నీకు "వీడు"నా! ఇదిగో పంతులూ ఇప్పుడే సెపుతున్నా! నా పిల్ల గాడ్ని వీడు, గీడు అన్నావంటే వూరు కునేది లేదు, మల్లా! అంటూ గయ్యిన అరిచాడు. వీళ్ళబ్బాయి నన్ను ప్యాంటు జారి పోతుందా? అన్నా డండి. ప్యాంటు జారి పోవడం ఏమిటిరా! "బడ్డు" అన్న మాట నిజమేనండి. కాని "పడ్డ" అని మాత్రం అనలేదండి అన్నారు తెలుగు మాస్టారు. ఇదిగో పంతులూ! ఈ వూర్ల వుజ్జోగం సెయ్యాలంటే, మాలాటోల్లతో మంచిగ వుండాల ఏందను కున్నవో! అన్నాడు పాపయ్య. ఆయనకు నేను చెపుతానులే, మీరు వెళ్ళండి! అని పాపయ్య వెళ్ళిపోయిన తరువాత, మాస్టారి వైపు తిరిగి నేను ఈ ఊరు వచ్చి పది సంవత్సరాలయినా గాని ఈ రోజు వరకు ఒక్క కంప్లైంటు కూడా రాలేదు. నాకు ట్రాన్స్‌ఫర్ వచ్చినా కూడా, ఈ వూరు పెద్దలంతా కలిసి నా ట్రాన్స్‌ఫర్‌ను క్యాన్సిల్ చేయించి నన్ను ఈ స్కూలులోనే వుంచారు. మీరు వచ్చి నెల కూడా కాలేదు అప్పుడే కంప్లైంట్స్! వుద్యోగం చెయ్యగానే సరికాదండి, లౌకికం వుండాలండి! లౌకికం, అని ఛడా, మడా దులిపేసి, తన గదిలోకి వెళ్ళి పోయారు హెడ్మాస్టారు. తను అనని మాటకు తిట్టినందుకు మాస్టారికి చాలా బాధ కలిగింది.

స్టాఫ్‌రూంలో శీనూ మాస్టారు అడిగారు. ఏంటండి? ఆ పాపయ్య ఎందుకు అరుస్తున్నాడు అని. తెలుగు మాస్టారు జరిగిందంతా చెప్పారు. ఈ వూరు సంగతి మీకు తెలియదు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి అన్నారు శీను మాస్టారు. అయినా ఆ పాపయ్యకు ఈ వూరులో మోతుబరి రైతు అని అహంకారం ఎక్కువ లెండి! ఏ వంక దొరుకు తుందా తన గొప్పతనాన్ని ప్రదర్శించు కుందామని చూస్తుంటాడు అన్నారు హిందీ మాస్టారు, శాస్త్రిగారు. ఇంతకీ ఆ గొడవకు కారణం చెప్పనేలేదు! అన్నారు శీనూ మాస్టారు. ఏవిటండీ! వాడు వేలెడంత లేడు? నన్ను పట్టు కుని, ప్యాంటు పక్కకు లాక్కుంటున్నారు, అంటాడుటండీ! అన్నారు తెలుగు మాస్టారు. మాస్టారూ! నేనంటున్నానని మరోలా అనుకోవద్దు. మీరు ప్యాంటు లాక్కుంటా రెందుకు? అన్నారు శ్రీనూ మాస్టారు. మహా ప్రభో! ఏం చెయ్యమంటారు. అంతా నా ఖర్మ. నేను ఈ ఊరికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చే ముందు, నా స్నేహితుడు ఒకరు చిన్న సలహా ఇచ్చారు. "మీరు బస్తీ నుండి పల్లెటూరుకు వెళు తున్నారు.. అక్కడ మీరు ప్యాంటు వేసు కుని క్లాసుగా వుంటే, మిమ్మల్ని అందరూ గౌరవిస్తారు. మీరు కూడ ఆ పల్లెటూరి వారిలాగా పంచె కట్టుకుంటే విలువ వుండదూ!" అని, వెధవది, నాకు పంచెకట్టుకొని అప్పుడప్పుడు వెనుక చెంగు ముం దుకు లాక్కోవటం అల వాటు కదండీ! అదే అలవాటు ప్రకారం నా చెయ్యి వెనక్కు వెళు తుంది, ప్యాంటు ముందుకులాక్కుంటు, వుంటాను అన్నారు తెలుగు మాస్టారు, సర్లెండి ఇప్పుడు ఆ గొడవ ఎందుకుగాని, పాపయ్యగారి పేరు గిన్నీస్ బుక్కులో ఎక్కబోతుందట. ఎందుకుట? అన్నారు తెలుగు మాస్టారు. శీనుమాస్టారునవ్వుతూ, ప్రెసిడెంట్‌గా ఎక్కువ సార్లు పోటీ చేసి ఓడిపోయిన వాడుగా గిన్నీస్‌బుక్కులో ఆయన పేరు ఎక్కబోతుందని ఎవరో తమా షాగా అన్నారట. అదేదో గొప్పగా భావించి ఆయన అందరితో అలా అంటుంటాడు అన్నారు. బెల్ మ్రోగటంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది.

తెలుగు మాస్టారు ఆవూరు వచ్చి అప్పుడే సంవత్సరకాలం గడిచిపోయింది. అప్పటికి ఆయన మీద ఎన్నో కంప్లైయింట్లు వచ్చాయి. హెడ్మాస్టారిచేత చీవాట్లు తిన్నారు, ఒకసారి పెద్ద కామందుగారి అబ్బాయిని ఎండలో మోకాళ్ళ వేయించారని కామందు గారి పాలేరు వచ్చి, కామందుగారి లెవల్లో గొడవ చేసి వెళ్ళాడు. హెడ్మాస్టారు, తెలుగు మాస్టారిని పిలిచి, ఇలాగైతే లాభం లేదండీ! ఈసారి ఏదైనా గొడవ వస్తే మీ మీద చర్య తీసుకోవలసి వస్తుంది అన్నారు. ఈసారి మాస్టారికి కూడా కోపం వచ్చింది. సార్ ఎన్ని తిట్టినా సహిస్తాను కాని, మాతృభాషను ఇలా చిత్రవధ చేస్తే మాత్రం సహించలేను అన్నారు. చిత్రవధ ఏంటండీ! మీరు అనేది ఏవిటో నాకు అర్థం కావటం లేదు, అన్నారు హెడ్మాస్టారు. చిత్రవధ కాక మరేవిటండీ! విద్యార్థులంతా మాతృభాష తెలుగునే అన్నీ తప్పులు రాస్తున్నారు అన్నారు మాస్టారు. అందరూ తప్పులు రాస్తు



తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ఆచార్య రావికంటి వసునందన్ రచించిన ఆయుధం కావ్యాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర హోంమంత్రి కె.జానారెడ్డి. చిత్రంలో రచయితతో పాటు ఆచార్య యన్.ఎస్.రాజు, డా॥పి. మధుసూదన రావు, ఆచార్య సి.నారాయణరెడ్డి, కోలేటి దామోదర్‌లు చిత్రంలో ఉన్నారు.

న్నారా? అన్నారు హెడ్మాష్టరు. అవునండీ "చూశాం" అని రాయటానికి "చూసాం" అని రాస్తారు. "చేప "కిబదులు"చాప" అని రాస్తారు. చేపకు, 'చాప'కు తేడా లేదా చెప్పండి. ఇలా చెపుతూ వుంటే ఎన్నో తప్పులు వుంటున్నాయి. అన్నారు తెలుగు మాస్టారు. గవర్నమెంటు వారు హల్లుల్లో "చే"అక్షరం తీసివేశారు కదండీ, మన మేం చేస్తాం అన్నారు హెడ్మాష్టరు మరి రాసే భాషలో అక్షరదోషం వస్తే ఎంత నష్టం! అసలు అర్ధమే మారిపోతుంది కదండి! ఇంతెందుకండీ! నేను మా అబ్బాయికి, రెండు చేపలు తీసుకు రమ్మని చెప్పాను. మా వాడు తన స్నేహితునికి చీటి రాసి పంపాడంట. ఆ చీటి అందుకున్న వాడు రెండు పెద్ద పచ్చిచేపలు తెచ్చాడు. చేపలు ఎవరు తీసుకురమ్మాన్నారని అడిగితే మీ అబ్బాయి చీటి రాసి పంపించాడని చెప్పాడు. ఆ చీటి చూస్తే అందులో రెండు "చాపలు" అని వుంది. "చే"కి బదులు "చ" రాయటం భాషను ఛిత్రవధ చేసినట్టు కాదా? భావిపౌరులకు ఇలాంటి భాష నేర్పించాలంటే మాస్టారు! నాకు మాత్రం అక్షరసాక్షిగా ఆత్మహత్యాసదృశ్యం అవుతుంది అన్నారు తెలుగుమాస్టారు, ఆవేదనగా! మనం ఏమి చేస్తామండి! గవర్నమెంటు వారు ఎలా చెపితే అలా నడుచుకోవలసిన వాళ్ళం అన్నారు హెడ్మాస్టరూ! గవర్నమెంటు వారు భాషా దోషాన్ని నివారించవచ్చు. గవర్న మెంటు వారు ప్రైవేటువారు అచ్చువేస్తున్న పుస్తకాలలో అచ్చు తప్పులు చాలా వుంటున్నా యండి అన్నారు తెలుగు మాస్టారు. అవును నేనూ చూస్తూనే వున్నాను కాని దాని గురించి ఎవరూ పట్టించు కోనప్పుడు మనం మాత్రం ఏం చేస్తాం? నలుగురితో నారాయణ, కులంతో గోవిందా అన్నారు హెడ్మాష్టరు. అందరం అలాగే వూరు కుంటే వాతావరణ కాలుష్యం లాగా భాషా కాలుష్యం కూడా పెరిగిపోతుంది. ఈ కాలుష్య నివారణకు మనం ఏదో ఒకటి చేయాలి అన్నారు తెలుగుమాస్టారు. తెలుగు భాషా పండితులు, విజ్ఞులు పట్టించుకోనప్పుడు మనం ఏం చేస్తాం అన్నారు హెడ్మాష్టారు. మనందరం వెళ్ళి విద్యాశాఖామాత్యులకు విన్నవించు కుందాం! అన్నారు మాస్టారు. ఏమనిః అప్పటికే హెడ్మాష్టరు ముఖంలో విసుగు కనిపిస్తుంది, భాషా దోషంతో అచ్చు వేసే ప్రెస్ వాళ్ళ లైసెన్సు రద్దుచేయడం, విద్యార్థులు తప్పులు రాసినా సరిదిద్దని ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లు కట్ చేయడం వంటి చట్టాలు చేసి అమలుపరచ మని మంత్రిగారిని వేడు కుందాం. ప్రభుత్వం వారు ఈ చర్య చేపడితే భాషా దోషాన్ని కొంత వరకు తగ్గించవచ్చండి అన్నారు మాస్టారు. మాస్టారి మాటలకు హెడ్మాష్టరు పెద్దగా నవ్వి మన విద్యాశాఖమంత్రి గారికి తెలుగు సరిగా రాదు. ఇంక తప్పులేం తెలుస్తాయి. ఆయన చదివింది ఇంగ్లీషు అన్నారు. అంతలో ఎవరో రావటంతో హెడ్మాష్టరు వెళ్ళిపోయారు. ఇంక వీళ్ళ వల్ల కాదని మాస్టారు వాళ్ళని వీళ్ళని పట్టుకుని ఎలాగో విద్యాశాఖ మంత్రి దర్శనం చేసుకుని విషయమంతా వివరంగా చెప్పారు.

మంత్రిగారికి మాస్టారు చెప్పింది కొంత అర్థ మయింది. కొంత అర్థం కాలేదు. (తెలుగు భాషని సగం మర్చిపోయారు కూడా). అయినా కూడా చిరునవ్వు నవ్వుతూ ఓకే ఓకే మీరు చెపు తుంది నాకు పూర్తిగా అర్ధమవుతుంది. బట్ యు సీ ఇది హైటెక్ యుగం. ఈ ఫాస్ట్ డేస్‌లో చిన్న చిన్న మిస్టేక్స్ చూసీ చూడనట్టు మేనేజ్ చేసేయ్యాలి. అవేమిటి ఒత్తులు, పొల్లులు అంటూ కూర్చుంటే కుదరదు అన్నారు విద్యా శాఖమంత్రి. అది కాదండీ, మన భావిపౌరులూ అని మాస్టారు అంటుండగానే వాటీజ్ దిస్ నాన్సెన్. మాతృభాషా, దోషాలు అంటారు! నా మదర్ లాంగ్వేజ్ తెలుగు. అయినా నాకు తెలుగు సరిగారాదు. నేను ఎడ్యుకేషనల్ మిని స్టర్‌ని అవ్వలేదా! మీరు ఎక్కువగా మాట్లాడా రంటే టీచర్ పోస్టులన్నీ క్యాన్సిల్ చేయించి కంప్యూటర్ టీచింగ్ పెట్టిస్తాను! మైండిట్. యు కెన్ గో అన్నారు మంత్రిగారు. చేసేదేమీ లేక మాస్టారు వెనుతిరిగారు.

సాయంత్రంవేళ తెలుగు మాస్టారు వరండాలో కుర్చీలో కూర్చున్నారు. మాస్టారి అబ్బాయి, రఘు లోపల తల్లితో గొడవపడు తున్నాడు. మాస్టారి భార్య సుమతి విసుక్కుంటూ బయటికి వచ్చింది. వాడు ఏడుస్తున్నా డేంటి అన్నారు మాస్టారు. మీవల్ల వాడి పరువు పోతుం దంట. అందరూ వాడ్ని ఎగతాళి చేస్తున్నారంట అంది సుమతి. నా వల్లనా? నేనేం చేశాను అన్నారు మాస్టారు. రఘు కోపంగా బయటికి వచ్చి మీరేం చేయరండి! మీ మాటలు చాలు నన్ను చూసి అందరూ పిచ్చితుగ్లక్ కొడుకు అంటున్నారు. మంత్రిగారి దగ్గరకు వెళ్ళి వచ్చా రని మాస్టార్లంతా నవ్వు తున్నారు. నా క్లాస్‌మేట్స్ అంతా మీ నాన్నగారి పేరు తుగ్లక్ అంటగా అని నవ్వుతున్నారు అన్నాడు. ఏంటీ! తుగ్లక్ అంటే మీకు పిచ్చి వాడిలా కనిపిస్తున్నాడు కాని అతని ప్రణాళికలు ఎంతో మంచివి. కానీ అవి సరైన సమయంలో అమలుపరచనందువల్ల పొరపాటు జరిగింది అన్నారు మాస్టారు. అవునండీ! నేనూ అదే అంటున్నాను. ఏ కాలంలో ఎలా వుండాలో అలాగే వుండాలి. ఎవరికీ పట్టని గొడవలు మీ కెందుకు? అన్నాడు రఘు.

స్కూలుకు వెళ్ళి క్లాసులో కూర్చుని వచ్చినా మీ జీతం మీకు వస్తుంది. ఎవరికీ పట్టనిగొడవలు మీకు మాత్రం ఎందుకు? అంది సుమతి. నోరు మూసుకో! పిల్లలకు విద్య నేర్పడం అంటే క్లాసులో కూర్చుని వచ్చి జీతం తీసుకోవటం అనుకుంటున్నావా? గురుఃబ్రహ్మాః అని బ్రహ్మ దేవుని స్థానం గురువుకి ఇచ్చారు! ఎందుకను కుంటున్నారు! జీతం తీసుకోవ టానికా అన్నారు మాస్టారు. అంతలో మాస్టారి ఏకైక కుమార్తె వచ్చి నాన్నగారుః వంట్లో బాగాలేదు ఏదైనా డ్రింక్ ఇప్పించరా? అంది. దమ్సు అప్ తీసుకు రానా? అన్నాడు రఘు. దమ్సు అప్ ఏమిటీ! థమ్సు అప్ అనాలి. ఇదిగో ఇలాంటి భాషనే పిల్లలకు నేర్పించకూడదు అంటాను. గుడ్డు వచ్చి పిల్లను వెక్కి రించిందట! మాతృభాష మట్లాడటం రాని వెధవలు, నాకు నీతులు బోధించేవాళ్ళయ్యారు అన్నారు మాస్టారు కొడుకుని చూస్తూ. రఘు కోపంగా బయటకు వెళ్లి పోయాడు. నీకు చెప్పటం నావల్ల కాదు అంటూ సుమతి వంట గదిలోకి వెళ్ళి పోయింది. ఖర్మ! చెప్పింది ఒకరూ అర్థం చేసుకోరూ. వీళ్ళను బాగుచేయటం ఆ భగ వంతుని వల్ల కూడా కాదు అంటూ కుమార్తెను వెంటబెట్టుకుని కూల్‌డ్రింక్ షాప్‌కు వెళ్ళారు తెలుగు మాస్టారు.